# జల్లేపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిని గెలిపిస్తాం

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కానుకగా అందిస్తాం

## గ్రామ అభివృద్ధి మాధ్యేయంగా దూసుకుపోతున్న కత్తెర గుర్తు



**తిరుమలాయపాలెం డిసెంబర్ 11(ప్రజా ప్రతిభ) కూరపాటి ఉపేందర్**

తిరుమలాయపాలెం మండలంలోని జల్లేపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు విస్తృతంగా ఊరేగింపు నిర్వహించి పొంగులేటి ఆఫీస్ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా పోట్ల కిరణ్ కుమార్ మాట్లాడుతూ మంత్రి పొంగులేటి చొరవతో జల్లేపల్లి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం నుండి జోగులపాడు మీదుగా పురుషోత్తయిగూడెం లింక్ రోడ్డు జల్లేపల్లి నుండి హైదర్ సాయిపేట వరకు బీటీ రోడ్డు కమ్యూనిటీ హాల్ సోలార్ వీధి లైట్ల ఏర్పాటు త్వరలో పూర్తికానున్నాయని చెప్పారు గ్రామ అభివృద్ధి మరింత వేగవంతం కావాలంటే సర్పంచ్ అభ్యర్థి అన్నేపర్తి రవి ని గెలిపించి ఇది మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి గ్రామ ప్రజల కానుకగా అందించాల్సిన అవసరం ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నేపర్తి రవి కత్తెర గుర్తుపై ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధిని మరింత దూకుడుగా కొనసాగించేందుకు తనకు అవకాశం ఇవ్వాలని కోరారు అభ్యర్థి రవి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ఎటువంటి ఆటంకం లేకుండా శక్తిమేర కృషి చేస్తానని హామీ ఇవ్వగా ప్రజలు చప్పట్లతో అభినందించారు కార్యక్రమంలో యువత మహిళలు పెద్దఎత్తున పాల్గొని ఐక్యంగా నిలిచి అభ్యర్థికి మద్దతు ప్రకటించారు నాయకుల నేతృత్వంలో గ్రామ అభివృద్ధి శకాన్ని ప్రారంభించే సమయం వచ్చిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు జల్లేపల్లి ప్రధాన గ్రామంగా ఎదగడానికి ఈ ఎన్నికలు కీలకమని స్థానికులు పేర్కొన్నారు సర్పంచ్ అభ్యర్థి అన్నేపర్తి రవికి ప్రజలు పూర్తి మద్దతు పలకాలని నాయకులు పిలుపునిచ్చారు

# ఇస్లావత్ తండాలో బ్యాట్ గుర్తు ప్రచారం దూకుడు

## విజయం వైపు దూసుకెళ్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఇస్లావత్ రవి



**తిరుమలాయపాలెం, డిసెంబర్ 11( ప్రజా వేదిక )ప్రతినిధి కూరపాటి ఉపేందర్**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఇస్లావత్ తండాలో బ్యాట్ గుర్తు ప్రచారం ఊపందుకుని దూకుడు ప్రదర్శిస్తోంది కాంగ్రెస్ అభ్యర్థి ఇస్లావత్ రవికి ప్రజల నుండి అపారమైన ఆదరణ లభిస్తోంది ఇంటింటి ప్రచారంలో భాగంగా మహిళలు పురుషులు పెద్ద ఎత్తున పాల్గొని రవికి హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు గ్రామాభివృద్ధి కావాలంటే బ్యాట్ గుర్తుకు ఓటు వేసి రవిని అఖండ మెజార్టీతో గెలిపిద్దామని తండావాసులు సంకల్పం వ్యక్తం చేస్తున్నారు రవి విజయం వైపు వేగంగా దూసుకెళ్తున్నాడని గ్రామ ప్రజలు గట్టిగా నినాదాలు చేస్తూ హోరెత్తిస్తున్నారు రవి విద్యావంతుడు కావడంతో తండా అభివృద్ధికి తన నాయకత్వం ఎంతో కీలకమని ప్రజలు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు పొంగులేటి ఆశీస్సులతో తండాలో మినరల్ వాటర్ ప్లాంట్ సెంటర్ లైటింగ్ సోలార్ లైటింగ్ బస్సు సౌకర్యం వంటి పనులను చేసి చూపుతానని రవి భరోసా ఇచ్చారు అభ్యర్థి ఇచ్చిన హామీలతో ప్రజల్లో నూతన ఆశలు పుట్టగా ప్రచార యాత్ర ప్రతి రోజూ మరింత వేగం అందుకుంటోంది ఈ సందర్భంగా తండావాసులు చప్పట్లతో స్వాగతం పలుకుతూ రవిని అధిక మెజార్టీతో గెలిపించి ఇస్లావత్ తండా అభివృద్ధికి బాటలు వేస్తామని ఘోషిస్తున్నారు రవి నాయకత్వంలో తండాలో విద్యా అవకాశాలు ఉపాధి సౌకర్యాలు బలపడి గ్రామ యువతకు కొత్త దిశ ఏర్పడుతుందని ప్రజలు నమ్ముతున్నారు

తండా సమస్యలను పరిష్కరించి శాశ్వత అభివృద్ధికి కృషి చేస్తానని రవి మరింత హామీ ఇవ్వడంతో గ్రామ ప్రజల్లో జోష్ పెరిగింది ప్రచారంలో కనిపిస్తున్న ఈ ఉత్సాహం రవికి స్పష్టమైన విజయాన్ని సూచిస్తుందంటూ కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు

## కొల్లి లాజర్ దశదినకర్మకు విచ్చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా మిత్రులు




**సత్తుపల్లి ప్రతినిధి. ప్రజా వేదిక న్యూస్ డిసెంబర్ 11.**

అశ్వరావుపేట టీవీ9 న్యూస్ రవికిరణ్ తండ్రిగారు లాజర్ ఈరోజు దశదినకర్మకు విచ్చేసిన ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా విలేకరులు అత్యధిక సంఖ్యలో విచ్చేయడం జరిగినది. సత్తుపల్లి మీడియా సభ్యులు మరియు. ప్రజా వేదిక న్యూస్. పాలకుర్తి శ్రీనివాసరావు చేయడం జరిగినది.

# సమర్థులకే పట్టం కట్టాలి

**అనంతగిరి డిసెంబర్ 11 ప్రజా వేదిక ప్రతినిధి**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కుల, మత, పార్టీ బేధాలు చూడకుండా సేవాభావం కలిగిన నీతి, నిజాయితీ పరులను ప్రతినిధులుగా ఎన్నికోవాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు కోరారు. డబ్బు, మద్యం పంచి గెలిచిన వ్యక్తులు తిరిగి ఆ ఖర్చులన్నీ సంపాదించు కోవడం పైననే దృష్టి సారిస్తారని చెప్పారు. దీనివల్ల గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం పంచితే ప్రజాస్వామ్యంలో రాజకీయ నైతిక విలువలకు పాతరేసి దిగజార్చినాట్లేనని చెప్పారు. సేవాభావం గల వారికి, ప్రశ్నించి, నిగ్గదీసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి గ్రామ అభివృద్ధికి నిధులను తేగలిగిన సమర్థులకు ఓటర్లు పట్టం కట్టినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెంది మహాత్మాగాంధీ, అంబేద్కర్ ల ఆశయాలు నెరవేరుతాయని తెలిపారు.







## పెనుబల్లి మండలం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే.

**పెనుబల్లి ప్రతినిధి ప్రజా వేదిక న్యూస్. డిసెంబర్ 11.**

పెనుబల్లి మండలం లోని గ్రామపంచాయతీ ఎన్నికల్లో పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు మరియు వార్డు సభ్యులకు ఎన్నికల ప్రచారం నిర్వహించిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్. అధిక సంఖ్యలో పాల్గొన్న గ్రామ ప్రజలు.

# తిరుమలాయపాలెంలో కూటమి ప్రభంజనం

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ధారావత్ సుజాత గెలుపు దిశగా దూసుకుపోతోంది



**తిరుమలాయపాలెం డిసెంబర్ 11 (ప్రజా వేదిక) ప్రతినిధి కూరపాటి ఉపేందర్**

తిరుమలాయపాలెంలో ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీకి ఊపునిస్తున్నాయని సర్పంచ్ అభ్యర్థి ధారావత్ సుజాత%-%నరసింహరావు తెలిపారు. టీడీపీ, సీపీఐ మద్దతుతో పోటీ చేస్తున్న సుజాత తిరుమలాయపాలెంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని, ప్రజలు కత్తెర గుర్తుపై ఓటు వేసి అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని కోరారు. గ్రామంలో ఐటీఐ కళాశాల మంజూరు, 35 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 50 పడకల ఆసుపత్రి విస్తరణకు రూ.26 కోట్లు, బ్రిడ్జ్ మరమ్మత్తులకు రూ.1.50 కోట్లు, కేజీబీవీ భవనం, కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడీ, రోడ్లు, త్రాగునీటి పనులు, 212 మంది కొత్త రేషన్ కార్డులు వంటి ప్రజా సంక్షేమ చర్యలు పూర్తి అయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ ఇంచార్జ్ రాధాకృష్ణ, వార్డు సభ్యులు, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, నాయకులు తాటికొండ కిరణ్ కుమార్, గోళ్ల లింగయ్య, కొలిచలం వెంకటేశ్వర్లు, సీపి నాయకులు చీమ రామకృష్ణ, శివ, గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

